ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
29-05-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
...91 544 889
JB జయభేరి

# అప్రూవర్ గా రాధాకిషన్ రావు



✍ జయభేరి, హైదరాబాద్, మే 28:

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్ గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టార్గెట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. అప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య

...మిగతాది 2 లో



# ఖరీఫ్ వరి ధాన్యానికి 2680

- వ్యవసాయరం గానికి ఈ సారి ఖరీఫ్ పంటల సీజన్ మరింతగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.
- వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం పంటల ధరలు భారీగా పెరిగి అన్నదాతలకు లాభాలు పం డించబోతున్నాయి..

✍ జయభేరి, హైదరాబాద్:

వరి ధాన్యానికి ఏ గ్రేడ్ రకం క్వింటాలకు 2680, పత్తికి క్వింటాలుకు 7200 వరకు ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో సాగులోకి వచ్చే పంటల విస్తీర్ణంలో ఈ రెండు పంటలే 80శాతంపైగా సాగులో కి రానున్నాయి. వాణిజ్యపంటల్లో మిరపకు 16500 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేశారు. మొక్కజొన్నకు కూడా 2350 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్రవిభాగం రాష్ట్రంలో పండించే పంటలపైన ప్ర తిఏటా ముందస్తు పంటల ధరల అంచనాల ని వేదికలను రూపొందిస్తుంది. రాష్ట్రంలోని ముఖ్యమైన మార్కెట్లలో గత ఆరునుంచి 22 సంవత్సరాల కు సంబంధించిన వివిధ రకాల పంటలకు ల భించిన ధరలను విశ్లేషించి అంచానాలు రూపొంది స్తూ వస్తోంది. పంట రకం, నాణ్యత,

...మిగతాది 2 లో



2 లో

# బిర్యానీ బిల్లు వెయ్యి.. ఆసుపత్రి బిల్లు లక్ష

మండి బిర్యానీ తిని ఆసుపత్రి పాలైన కుటుంబం.!
బిర్యానీ తినడంతో వాంతులు, విరోచనాలు.!
కలుషిత ఆహారం తిని 8 మందికి అస్వస్థత.!
శంషాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం.!
కలుషిత ఆహారం తినడం వల్లనే ఫుడ్ పాయిజన్ అయిందన్న వైద్యులు.!
వెయ్యి రూపాయల బిర్యానీ బిల్లు.. లక్ష రూపాయల ఆసుపత్రి బిల్లు.!
పెళ్లి రోజు కదా అని కుటుంబ సభ్యులతో కలసి ఓ వ్యక్తి హోటల్ కు వెళ్ళాడు... బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు... కొద్ది సేపటికే వాంతులు, విరోచనాలు అయ్యాయి... అవస్థలు పడి ఆసుపత్రి లో చేరారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది..

## అంతా అయన ఇష్టం!

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





✍ జయభేరి, న్యూఢిల్లీ, మే 28:

రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క – సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి కి అద్దం పట్టేలా చిహ్నం ఉంటుందన్నారు. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. అందెశ్రీనే కీరవాణిని ఎంపిక చేశారు. కీరవాణి వ్యవహారంతో నాకు సంబంధం లేదు. ఎవరితో సంగీతం చేయించువాలనేది అందెశ్రీ నిర్ణయానికే వదిలేశాను అని పేర్కొన్నారు.

# పాలన పారదర్శకం



✍ జయభేరి, న్యూఢిల్లీ, మే 28

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా రేవంత్ మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ వ్యవహారంలో తన ప్రమేయం లేదన్నారు. కొన్ని వస్తువులు పోయాయన్న ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని.. తన పరిపాలన పూర్తి పారదర్శకమంటూ సీఎం రేవంత్ వివరించారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయని.. బాధ్యులు ఎవరో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని.. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల ఫోన్లు ట్యాప్ చేయవచ్చు.. అంటూ రేవంత్‌రెడ్డి అన్నారు.ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన

...మిగతాది 2 లో

# పిచ్చోడి చేతిలో రాయిలాగా పాలన



✍ జయభేరి, హైదరాబాద్, మే 28:

తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి “గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్“ అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. “కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప” అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి.. అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.



# బీర్లపై రాజకీయం

✍ జయభేరి, హైదరాబాద్, మే 28:

మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శలు ఎక్కుపెట్టారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ తీసుకురాబోతున్న కొత్త మద్యం పాలసీ ప్రై విమర్శలు ఎక్కుపెట్టారు. ఆయన మాట్లాడుతూ.. ‘తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ఒక పత్రికపై వంద కోట్ల పరువు నష్టం దావా వేస్తామని జూపల్లి అన్నారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్‌ల మద్యంకు అవకాశం ఇవ్వలేదని మంత్రి జూపల్లి చెప్పారు. కానీ సోం డిస్టిలరీస్ కంపెనీ తెలంగాణలో కొత్త బీర్లు తీసుకువస్తోంది. దీనిని బట్టి మంత్రి జూపల్లి చెప్పినవన్నీ అబద్దాలని తేలిపోయింది’ అని విమర్శించారు.సోమ్ డిస్టిలరీస్‌లో కాంగ్రెస్ జాతీయ నేత దిగ్విజయ్ సింగ్ అవినీతికి పాల్పడ్డారని కేసు నడిచింది. 201314లో మరో రూ.25 లక్షలు, 2019లో సోమ్ డిస్టిలరీస్ కాంగ్రెస్ పార్టీకి రూ.1.31 కోట్లు విరాళాలు ఇచ్చింది. సోమ్ డిస్టిలరీస్ కార్యక్రమానికి దిగ్విజయ్ సింగ్ వెళ్లి డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్రమ మద్యానికి తలుపులు తెరిచారు. మధ్యప్రదేశ్‌లో సోమ్ డిస్టిలరీస్ సంస్థను సీజ్ చేశారు.

...మిగతాది 2 లో



▸▸ మొదటిపేజీ తరువాయి

## బిర్యానీ బిల్లు వెయ్యి.. ఆసుపత్రి బిల్లు లక్ష

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామానికి చెందిన కావాలి నరేందర్ తన పెళ్లి రోజు ఉందని ఈనెల 22వ తేదీన బుధవారం రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ లో తన కుటుంబ సభ్యులతో కలిసి మండి బిర్యానీ తిన్నరు తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు విరేచనాలు అయ్యాయి దీంతో శంషాబాద్ ని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు అప్పటికే నరేందర్ కు రక్తపు వాంతులు విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ కుటుంబ సభ్యులు దీక్షిత తన్విక అనిరూద్ అభిలాష్ జోష్న సాయి శ్రీకర్ మొత్తం ఎనిమిది మందికి అస్వస్థత కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు షాద్ నగర్ పట్టణంలో గత కొంతకాలంగా హోటల్స్ రెస్టారెంట్లు బిర్యాని సెంటర్లు ఎక్కడ కూడా పరిశుభ్రత పాటించకపోవడం నాణ్యత ప్రమాణాలు కూడా లేకపోవడంతో నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నాయి ప్రతిరోజు ఎక్కడో ఒకచోట బిర్యానీలలో ఈగలు దోమలు పురుగుల కథనాలు వెలుగులోకి వస్తున్న సంబంధిత అధికారులు మాత్రం తాత్కాలికంగానే ఫైన్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఎక్కడ కూడా తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించకపోవడంతో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు హోటళ్ల నిర్వాహకులు పెళ్లిరోజు ఉంది కదా బిర్యాని తిని హోటల్లో వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తే ఆసుపత్రిలో లక్ష రూపాయలకు దారితీసింది అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు షాద్ నగర్ పట్టణంలో ఉన్న హోటల్లో రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్ లలో పరిశుభ్రత పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు బోజన ప్రియులు..

## పాలన పారదర్శకం

తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడారు.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

## ఖరీఫ్ వరి ధాన్యానికి 2680

అంతర్జాతీ య మార్కెట్ల ధరలు, ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా అంచనాల ధరల్లో మార్పులు కూడా ఒక్కోసారి ఈ అంచనా ధరలను ప్ర భావితం చేస్తుంటాయని తెలిపింది. విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆర్థిక సహాయంతో ప్రతిఏటా పంటల ముందస్తు మార్కెట్ ధరల నివేదికలను విడుదల చేస్తుంది. కేంద్రం 2024,25 సంవత్సర కాలానికి సంభంధించి ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వివిధ రకాల పంటలకు ముందస్తు ధరలు ఆయా పంటల కోతల సమయంలో ఏవిధంగా ఉంటుందో అంచాన వేసింది.ఈ ముందస్తు ధరలను అంచనా వేసేందుకు రాష్ట్రంలోని మార్కెట్ సర్వేలను అనుసరించింది. పంటల ముందస్తు ధరల అంచనా నివేదికను విడుదల చేసింది. వరికి నవంబర్ డి సెంబర్ మధ్యకాలంలో సూర్యాపేట మార్కెట్‌లో క్వింటాలు 22032350 కి అంచనా వేసింది. అదే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి జమ్మికుంట మార్కెట్‌లో 22902680 గా అంచనా వేసింది. మొక్కజొన్న అక్టోబర్‌నవంబర్ మధ్యకాలంలో బాదేపల్లి మార్కెట్‌లో 21502350 గా అంచనావేసింది. జొన్న పంట ధర సెప్టెంబర్‌అక్టోబర్ మధ్య కాలంలో మహబూబ్ నగర్ మార్కెట్‌లో 22002500 రూపాయలుగా అంచనా వేసింది. సజ్జపంటకు నిజామాబాద్ మార్కెట్‌లో 19902270 గా అంచనా వేసింది. రాగి పంటకు మహబూబ్‌నగర్ మార్కెట్‌లో 27103120గా అంచనా వేసింది. పెసరకు సూర్యాపేట మార్కెట్‌లో 72007500 గా అంచనా వేసింది. కందికి జనవరి,ఫిబ్రవరి నెలల మధ్య తాండూర్ మార్కెట్‌లో 9500 9800 గా అంచనా వేసింది.

ఇదే మార్కెట్‌లో మినుముకు 70907580 గా అంచనా వేసింది. వేరుశనగకు గద్వాల మార్కెట్‌లో 65006800 గా అంచనా వేసింది. సోయాచిక్కుడుకు నిజామబాద్ మార్కెట్‌లో 47005000 గా అంచనా వేసింది. పొద్దుతిరుగుడు పంటకు సిద్దిపేట మార్కెట్‌లో 38004000 రూపాయలుగా అంచనావేసింది. ఆముదం పంటకు గద్వాల మార్కెట్‌లో 53005600 గా అంచనా వేసింది. పత్తికి వరంగల్ మార్కెట్‌లో నవంబర్ నుంచి 66007200 గా అంచనా వేసింది. మిరపకు 1450016500 గా అంచనా వేసింది. పసుపు పంటకు నిజామాబాద్ మార్కెట్‌లో ఫిబ్రవరి నుంచి 1050011000 గా అంచనా వేసింది. కూరగాయల ధరల్లోనూ పెరుగదల, రాష్ట్రంలో కూరగాయ ధరల్లో కూడ ఈసారి పెరుగుల ఉంటుందని వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్సీ కేంద్రం ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ డా.ఆర్ విజయకుమారి వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బోయినపల్లి మార్కెట్‌లో ఆగస్ట్ నుంచి టామాటా పంటకు క్వింటాలు 1400 నుంచి 1600 వరకు ధర లభించే అవకాశం ఉంది. అదే విధంగా వంకాయ పంటకు 1440 నుంచి 1630, బెండకాయ పంటకు 1650 నుంచి 2050 వరకూ ధరలభించే అవకాశాలు ఉన్నాయి. బత్తాయికి మార్చి నుండి గడ్డి అన్నారం మార్కెట్‌లో క్వింటాలుకు 3500 నుంచి 3800, జామపంటకు నవంబర్ నంచి 2250 నుంచి 2550 వరకు ధరలు లభించే అవకాశాలు ఉన్నట్టు ఇంటలిజెన్సీ కేంద్రం నివేదికలలో వెల్లడించింది.

## అప్రూవర్ గా రాధాకిషన్ రావు

విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు.వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు.

**కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు**

అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. పార్టీని వదిలి బీజేపీలోకి చేరనున్నట్లు కేసీఆర్ కు సమాచారం రావడంతో వారిపై నిఘా పెట్టాలని ఐబీ చీఫ్ కు కేసీఆర్ ఆదేశాలు జారీ చేసినట్లుగా చెప్పారు. డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ చేసి వాటిలో కొన్ని ఆడియోలు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కు ఇచ్చారని.. ట్యాపింగ్ క్లిప్ లు చేతికి అందిన తర్వాత ఫాంహౌస్ ట్రాప్ కోసం ఢిల్లీ నుంచి ఖరీదైన స్పై కెమెరాలు, మెటీరియల్ తెప్పించినట్లు తన వాంగ్మూలంలో తెలిపారు.

# తెలంగాణలో విత్తనాల లొల్లి

### నిషేదిత బిటీ3 నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు.. ఇద్దరు నిందితుల అరెస్ట్

### 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం వాటి విలువ 16,50,000

**జయభేరి, రామగుండం:**

కల్తి నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి, రామగుండం పోలీస్ కమీషనరెట్ మీదుగా కొంతమంది నిషేధిత బిటి3 నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ వాహనం లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000 విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బిటి3 నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం వారిని విచారించగ వారి పేర్లు సొల్లు పెద్దయ్య, సొల్లు హరికుమార్ అని, అట్టి పత్తివిత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళ్తున్నానని తెలిపారు . ఇట్టి వ్యక్తులపై, చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.



**నిందితుల వివరాలు..**

సొల్లు పెద్దయ్యసురేష్‌డీసీఎం ఓనర్ మరియు డ్రైవర్, కొత్తూరు గ్రామం, లక్షెట్టిపేట్ మండలం మంచిర్యాల జిల్లా. సొల్లు హరికుమార్, డీసీఎం వ్యాన్ క్లీనర్, స్వాధీన చేసుకొన్న వాటి వివరాలు, 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, 180,000 నగదు, మూడు సెల్ ఫోన్లు ఐచర్ వ్యాన్ B.No.TS 19T 3447, తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఐచ్చర్ వ్యాన్ ను మరియు నకిలీ బిటి పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, స్వాదిన పర్చుకున్న వాటిని నిందితులను చెన్నూర్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. నకిలీ విత్తనాలను మరియు అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ అధికారులకు సిబ్బందికి సీపీ గారు రివార్డ్ లు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.




తెలంగాణలో విత్తనాలపై లొల్లి మొదలైంది. వర్షాలు రాక ముందు నుంచే విత్తనాల అమ్మకాలు షురూ చేసిన ప్రభుత్వానికి కష్టాలు తప్పడం లేదు. సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నటైంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఘటన మరింత విమర్శలపాలు చేస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం అన్నదాతలు రోడ్డు ఎక్కారు. భారీగా వచ్చిన రైతులను కంట్రోల్ చేయడానికి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీనిపై ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ కోతలతో అల్లడిపోతుంటే ఇప్పుడు ప్రభుత్వం విత్తనాలు కూడా అందివ్వలేని దుస్థితిలో ఉందా అంటూ ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రతి సారీ ఇలాంటి పరిస్థితి ప్రజలకు తప్పడం లేదని బీఆర్‌ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. విత్తనాల కోసం వారం రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని ఆ పార్టీ ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు రోజురోజుకు అధికమవుతున్నాయని కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులని ప్రభుత్వం ఏం చేయలేకపోతోందని మండిపడుతోంది. అదిలాబాద్ లాఠీచార్జ్‌ని తీవ్రంగా ఖండించారు మాజీ మంత్రి కేటీఆర్.రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. "విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం. ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి. ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ తీసుకువస్తామన్న మార్పా?. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు అన్నింటిని సాఫీగా అందుకున్నది. కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమార అయింది. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం."ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికిచేరుకుంది. రైతన్నలపై చేసిన దాడికి క్షమాపణ చెప్పాలి. రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ,వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నటైంలో సీఎం ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రాజకీయాలు చేయడం ఏంటీ. "ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపై ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేయాలి. రైతన్నల కష్టాలు తొలగించే విధానం తీసుకురావాలి. లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో విత్తనాల కోసం వచ్చిన రైతులపై లాఠీఛార్జ్ చేయడాన్ని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీలో వచ్చిన మార్పు అంటూ ప్రశ్నించారు. పాలన గాలికి వదిలేసి మంత్రులు, ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రులు ఇతర రాష్ట్రాల ప్రచారానికి వెళ్తారా అంటు నిలదీస్తున్నారు. "పత్తి విత్తనాలే కాదు .. ఎరువు కింద ఉపయోగించే జీలుగ విత్తనాల కోసం కూడా రైతులు ఆందోళనలు చేయాల్సి రావడం దురదృష్టకరం. జీలుగ విత్తనాలకే దిక్కులేదు. ఇక అసలు విత్తనాలు ఇస్తారన్న నమ్మకం రైతులలో ఎలా కలిగిస్తారు"రైతులకు విత్తనాలు ఇవ్వలేని అసమర్ద కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణ చెప్పాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు."కాంగ్రెస్ వచ్చి రాష్ట్రంలో పాతరోజులు మళ్లీ తెచ్చింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లు కనిపిస్తున్నాయి. తాజాగా లాఠీఛార్జీలు మొదలయ్యాయి. ""రైతులు అడుగుతున్నది రేషన్ బియ్యం కాదు. మనిషికి రెండు విత్తన ప్యాకెట్లు మాత్రమే ఇవ్వడానికి ఎందుకంత కష్టం. రైతులు అడుగుతున్నది పంట పండించడానికి కావాల్సిన విత్తనాలు. ఆరునెలలలో వ్యవసాయ తిరోగమనం మొదలైంది. ఒకవైపు అకాలవర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాటుకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని విడిచిపెట్టి కేరళ, పంజాబ్‌లలో పర్యటిస్తున్నారు. విత్తనాల కొరత గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు""రాష్ట్రంలో ప్రచారం పుల్లు ..పాలన నిల్లు అన్నట్లు సాగుతోంది. వెంటనే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి. ఏఏ జిల్లాలలో ఎంతెంత ఎరువులు, విత్తనాలు ఉన్నది శ్వేతపత్రం విడుదల చేయాలి" అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బీర్లపై రాజకీయం

పలుసార్లు ఆ డిస్టిలరీస్‌పై అధికారులు దాడులు జరిగాయి. కానీ సాక్షాత్తు అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధాలు చెప్తున్నారు' అని మన్నె మండిపడ్డారు 'సోమ్ డిస్టిలరీస్ తెలంగాణకు వస్తున్న విషయం జూపల్లికి తెలుసా? తెలియదా? తెలంగాణలో బీర్లు అమ్మడానికి సోమ్ కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? గతంలో సోమ్ డిస్టిలరీస్ కంపెనీ కారణంగా మధ్యప్రదేశ్‌లో 65 మంది చనిపోయారు. తాజాగా తెలంగాణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.' అని మన్నె క్రిషాంక్ ధ్వజమెత్తారు.తెలంగాణలోకి కొత్త బీర్లు అందుబాటులోకి రాబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కొత్త బ్రాండ్ బీర్లు ఇవేనంటూ ఫొటో నెట్టింట తెగ హల్ చల్ చేస్తోంది. తెలంగాణలో తమ బ్రాండ్ బీర్ సరఫరా చేసుకునేందుకు సోమ్ డిస్టిలరీస్ అనుమతి పొందినట్లు ప్రచారం సాగుతోంది. పవర్ 1000, హంటర్, బ్లాక్ ఫోర్ట్, వుడ్ పీకర్ వంటి పేర్లతో కొత్త బీర్లు షాపుల్లోకి అందుబాటులోకి రానున్నట్లు ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం వైన్ షాపుల్లో కింగ్ ఫిషర్, ఆర్‌సీ, 5000 వంటి బీర్లు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో కొత్త బీర్లు అంటూ జరుగుతున్న ప్రచారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని, వాటిని తాను పరిశీలించలేదని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం అనేక శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని, పెండింగ్ బిల్లులు ఉన్న కంపెనీలు ఎక్కవగా బీరు సరఫరా చేయలేకపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా మద్యం కృత్రిమ కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలో రూ. 5000 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత రెండు, మూడు నెలలుగా బీర్లు దొరకకపోవడం వెనుక భారీ కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నాయి. కమీషన్ బట్టి తెలంగాణలో కొత్త బ్రాండ్లకు గేట్లు తెరిచే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని ప్రముఖ బ్రాండ్లు కనుమరుగై కొత్త బ్రాండ్లు వచ్చే అవకాశ ఉందని బీఆర్‌ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో మద్యం కొరత సృష్టించి కొత్త బ్రాండ్లను పరిచయం చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడుతున్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బీర్ బ్రాండ్లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## ఉప్పల్ స్టేడియానికి అత్యుత్తమ పిచ్, గ్రౌండ్ అవార్డు

▸▸ రూ.50 లక్షల నగదు బహుమతి

**జయభేరి, హైదరాబాద్ మే 28:**

ఐపిఎల్ 17వ సీజన్ అత్యుత్తమ పిచ్, గ్రౌండ్ అవార్డు ఉప్పల్ స్టేడియాన్ని వరించింది. ఆదివారం చెన్నైలో జరిగిన ఐపిఎల్ ముగింపు వేడుకల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు ఈ పురస్కరాన్ని అందుకున్నారు. ఈ అవార్డుతో పాటు హెచ్‌సిఎకు రూ.50 లక్షల నగదు బహుమతిని కూడా ఐపిఎల్ నిర్వాహకులు అందజేశారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యదర్శి దేవ్‌రాజ్‌తో పాటు ఇతర అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, హెచ్‌సిఎ సిబ్బంది అహర్నిశలు శ్రమించారని, ముఖ్యంగా చీఫ్ క్యురేటర్ చంద్రశేఖర్, ఇతర గ్రౌండ్‌మన్ సిబ్బంది అద్భుతంగా పనిచేశారు' అని కితాబు ఇచ్చారు. ఈ అవార్డు హెచ్‌సిఎ కుటుంబ సభ్యులందరీ కష్టానికి ప్రతిఫలమని జగన్మోహన్ రావు అన్నారు.

# సెయింట్ మేరీస్ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే




✍ **జయభేరి, దేవరకొండ :**

పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్, నేరేడుగొమ్ము ఎంపీపీ బిక్కు నాయక్ పాల్గొన్నారు. అతిథులు పాఠశాల కరస్పాండెంట్ నక్షత్రం జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమానికి ప్రారంభించారు.పాఠశాల నిర్వహాక బృందం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు నియామక పత్రాలను అందజేస్తూ బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవరకొండ పట్టణంలో 30 సంవత్సరాల కిందట ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించిన మొట్టమొదటి పాఠశాల సెంటిమెంట్ అని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకతో స్కూల్ ముగింపును జరుపుకోవడం అనేది విద్యార్థుల విశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి విజయాలను గుర్తించడానికి మరియు రాబోయే సంవత్సరాల్లో నేర్చుకునేలా వారికి ప్రోత్సహించడానికి ఒక అద్భుతమైన మార్గమని అన్నారు. ఇది పాఠశాల జీవితానికి కొత్త కోణాలను జోడించే కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు. ముఖ్యంగా 10వ తరగతి పాసైన విద్యార్థులు ఆచితూచి అడుగులు వేయాలని, విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే భవిష్యత్తు బంగారు మాయమవుతుందని, భయం వీడితే విజయం సొంతమవుతుందని, విద్యార్థులు ఉన్నత విద్యావంతులై ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు, సమాజానికి,మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణ సమయపాలన, నిరంతర కృషితో చదువులో ముందడుగు వేయాలని తెలిపారు.జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు.




ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నక్షత్రం మాట్లాడుతూ సమాజంలో ఉండే ప్రతి ఒక్క విద్యార్థి ఎలా ఉండాలి, ఒక ఉన్నతమైన ఆశయాల కోసం, లక్ష్యాల కోసం ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయాన్ని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దానికి అనుగుణంగా ప్రతిక్షణం పరితపిస్తూ ముందుకు సాగితే ఎలాంటి విజయాలైన కూడా సాధించగలుగుతామని చెప్పారు. పనులు వాయిదా వేసి తత్వానికి స్వస్తి చెప్పాలని,ముందు చూపుతో ముందడుగు వేస్తూ భవిష్యత్తు కోసం కృషి చేయాలని,పని పట్ల అంకిత భావంతో క్రమబద్ధమైన అభ్యాసం నిరంతర కృషితో దేనికైనా సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేఖ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బాల కుమార్, నవీన్, రంజాన్ బేగ్,కొండల్,జబ్బార్,రజాక్, నుస్రత్, సునంద, కరుణ చందర్, రమణ,లింగేష్, లక్ష్మి, స్వాతి విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



## మూడు నాటు తుపాకుల స్వాధీనం

- విచారణ చేపట్టిన పోలీసులు

✍ **జయభేరి, నల్గొండ :**

కొత్తగా ఏర్పడిన గుడిపల్లి మండలంలో నాటు తుపాకుల స్వాధీనం.. వివరాల్లోకి వెళితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా నాటు తుపాకులను గణపురం నుంచి గుడిపల్లి కి వెళ్లేదారిలో గణపురం శివారు పెద్దమ్మతల్లి దేవాలయంలో మూడు నాటు తుపాకులను దాచి ఉంచినట్టు దేవాలయ పూజారి సమాచారం ఇవ్వగ అట్టి స్థలాన్ని సందర్శించి అట్టి నాటు తుపాకులను పంచుల సమక్షంలో పంచనామా జరిపి స్వాధీన పరుచుకుని వాటిని భద్రపరిచినటువంటి వ్యక్తుల గురించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినైనది.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



✍ **జయభేరి, దేవరకొండ :**

ఖమ్మంనల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన వారందరికీ తెలంగాణ రాష్ట్ర మహిళా సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, తాటికోల్ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ధన్యవాదములు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,డాక్టర్లకు అడ్వకేట్లు మేధావులు, పట్టభద్రులు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ మరియు సిపిఐ పార్టీ కార్యకర్తలకు, బాలు నాయక్ అభిమానులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.


## లక్ష్మాపూర్ గ్రామంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
- సి హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

✍ **జయభేరి, మే 28:**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ కల్యాణం మరియు జాతర మహోత్సవం మంగళవారం కన్నుల పండగగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం సభ్యులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లోభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. అనంతరం సి హెచ్ శ్రీనివాస్ కేబుల్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ వైద్యరత్న అవార్డు కూ ఎంపికైన డాక్టర్

- ప్రజాభిమానమే ఆస్తిగా, పవిత్రమైన వైద్యవృత్తినే దైవంగా భావించే డాక్టర్ శంకర్ నాయక్
- నిరంతర వైద్యం నిరుపేదలకు సేవే లక్ష్యంగా..
- గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- లక్ష్మీ విజయ ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ శంకర్ నాయక్
- హాలియా, దేవరకొండలో లక్ష్మీవిజయ దవాఖానలు, సేవ సేవా కార్యక్రమాలు.




✍ **జయభేరి, దేవరకొండ:**

పేదింటి గిరిజన బిడ్డలు కష్టపడి చదివి వైద్య విద్యను పూర్తిచేశారు. విద్యాభ్యాసం అనంతరం సంపాదనను వెతుక్కుంటూ కార్పొరేట్ వైద్య ప్రపంచం వైపు వెళ్లలేదు. తమ భావాలు మర్చిపోకుండా గ్రామీణ బాట పట్టారు.విజయ, శంకర్ నాయక్ దంపతులు. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కుంకుడు చెట్టుతండాకు వ్యవసాయ కుటుంబం రమావత్ భిక్షనాయక్, కమిలీ కుమారుడు శంకర్ నాయక్. పేదకుటుంబం కావడం తో చిన్నప్పటి నుంచి చదువంతా ప్రభుత్వ విద్యా సంస్థలల్లోనే కొనసాగింది. తండ్రి కాయ కష్టం చేస్తూ తన కుమారున్ని కష్టపడి మెడిసిన్ పూర్తి చేయించారు.ప్రభుత్వ వైద్యాధికారులుగా నియమితులై సేవలందిస్తూనే నిరుపేదలకు అందు బాటులో ఉండేవిధంగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా దేవరకొండ, హాలియాలో లక్ష్మీవిజయ దవాఖానను స్థాపించారు. ప్రస్తుతం శంకర్ నాయక్ దేవరకొండ ఏరియా హాస్పిటల్ నందు సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా, అతని సతీమణి విజయ చందంపేట మెడికల్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ విశ్రాంతి లేకుండా పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మారు మూల ప్రాంతాల్లో నివసించే పేదలు, గిరిజనులకు వైద్యం అందించాలనే తపనతో దవాఖానలు ఏర్పాటు చేశారు.24 గంటల పాటు వైద్యసేవలు అందిస్తున్నారు.అతని వైద్య సేవలు గుర్తించిన బహుజన సాహితీ అకాడమీ జాతీయ వైద్యరత్న అవార్డుకు ఎంపిక అయ్యారు.

డాక్టర్ శంకర్ నాయక్ అందిస్తున్న వైద్య సేవలు, పేదలకు సేవ చేస్తూ తనకున్న దాంట్లో ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ వారు జాతీయ వైద్య రత్న అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లో బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే నాలుగవ సమావేశం జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకు గాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు.



## శామీర్ పేట మండలంలో విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

- వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి - మండల వ్యసాయాధికారి రమేష్

✍ **జయభేరి, మే 28:**

విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని శామీర్ పేట్ మండల వ్యవసాయ అధికారి రమేష్ సూచించారు. మండలంలోని అలియాబాద్, బాబాగూడ గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని అంతేకాక రశీదు, విత్తన ప్యాకెట్ ను పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని సూచించారు. ఇక వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. గడువు మీరిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదన్నారు. కార్యక్రమం లో ఏఈఓ రవి యాదవ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

- ఐఐటి, నీట్ ఆన్ లైన్ కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ రంగారెడ్డి

✍ **జయభేరి, మే 28 :**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ రంగారెడ్డి సూచించారు.అదేవిధంగా ఐఐటి, నీట్ ఆన్ లైన్ ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు . సూపర్ 20 స్కాలర్ షిప్ జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో 202425 ఇంటర్ మొదటి సంవత్సరం చదివే 20 మంది విద్యార్థులకు ఆన్ లైన్లో సూపర్ 20 స్కాలర్ షిప్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1.20 లక్షల విలువ గల ఐఐటి, నీట్ ఆన్ లైన్ కోచింగ్ ప్యాకేజి ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. వీరు ఇంటర్మీడియట్ రాష్ట్రంలో ఎక్కడ చదివినా ఈ కోచింగ్ కు అర్హులు అవుతారని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ పరీక్షకు రూ. 100 చెల్లించి రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుదని చెప్పారు. ఏలాంటి సందేహాలు ఉన్న పూర్తి వివరాలకు 7337285228, 9642215227 కు మెసెజ్ చేయవచ్చని చెప్పారు.

## ప్రేమించమని యువతికి వేధింపులు

- జూనియర్ అసిస్టెంట్ ను అరెస్టు చేసిన శామీర్ పేట్ పోలీసులు, కేసు నమోదు

✍ **జయభేరి, మే 28:**

ప్రేమించమని వేధిస్తూ ఓ యువతి వెంటపడి వేధిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేశారు శామీర్ పేట్ పోలీసులు.. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ విభాగంలో అజయ్ అనే వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. అయితే మరో విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళను అజయ్ గత కొంతకాలంగా ప్రేమించమని వెంటపడి వేధిస్తున్నాడు. అజయ్ వేధింపులతో విసిగిపోయిన ఆ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన శామీర్ పేట్ పోలీసులు జూనియర్ అసిస్టెంట్ అజయ్ ను అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధతో ఊరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

- మేడ్చల్ జిల్లా తుర్కపల్లి లో వెలుగు చూసిన ఘటన
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు


✍ **జయభేరి, మే 28:**

అప్పుల బాధతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. శామీర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన మహేందర్ స్క్రాప్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా గత కొంత కాలం క్రితం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 6 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న అప్పులో నుంచి రూ. 4 లక్షల 70 వేల రూపాయలను కట్టాడు. మిగిలిన డబ్బులు తిరిగి కట్టమని అప్పు ఇచ్చిన వ్యక్తి వేదించసాగాడు . దీంతో మనస్తాపానికి గురైన మహేందర్ తన స్క్రాప్ దుకాణం లోని దూలానికి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు, కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మసిరెడ్డి మల్లారెడ్డి
- విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన

✍ **జయభేరి, మే 28:**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఆన్ లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శామీర్ పేట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మసిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. శామీర్ పేటలోని గురుకుల కళాశాలలో అయన మీడియాతో మాట్లాడారు . పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 30వ తేది వరకు గురుకుల సొసైటీ వెబ్ సైట్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ఐసిలలో ఖాళీలు ఉన్నట్లు, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు రుసుం 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# కేసీఆర్ పథకాలకు రాం.. రాం...

✍ జయభేరి, హైదరాబాద్, మే 28:

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే తనదైన మార్కు చూపుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి త్వరలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు సీఎంవో నుంచి, గాంధీ భవన్ నుంచి లీకులు వస్తున్నాయి. దీంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఆగస్టు అంటే తెలుగు రాష్ట్రంలో సంక్షోభం గుర్తొస్తుందని, ముఖ్యంగా టీడీపీకి ఇది ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో రేవంత్ ఆగస్టు సంచలనం ఏమిటా అని అంతా ఆరా తీస్తున్నారు.బీఆర్ఎస్ పాలనలో ప్రారంభించిన పథకాలు ఇప్పటికీ అమలవుతున్నాయి. వాటిలో కొన్నింటిని ఆగస్టులో పక్కన పెట్టాలని రేవంత్ భావిస్తున్నారు. కొన్నింటి పేర్లు మారుస్తారని తెలుస్తోంది. కొన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తారని భావిస్తున్నారు. ఈమేరకు సీఎం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. రైతుబంధును రైతుభరోసాగా, ఆసరా పెన్షన్‌ను చేయూతగా ఇలా మొత్తం 12 పాలసీలకు సంబంధించి మార్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ప్రారంభించి నిధులు విడుదల చేయలేద. దీంతో కాంగ్రెస్ సర్కార్ దాని స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు అనే కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. తాజాగా టీఎస్ ఐపాస్ పాలసీలో విప్లవాత్మమైన మార్పులు తీసుకొచ్చారు. కేటీఆర్ గొప్పగా చెప్పుకున్న పాలసీని సైతం మార్చాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఒక్క పాలసీలో ఆరు పాలసీలు వస్తాయని ఆమేరకు విధి విధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు.ఇక ఆగస్టులోనే జిల్లాల పునర్వ్యవస్థీకరణపైనా కమిటీ ఏర్పాట చేసే అవకాశం ఉంది. మండలాల్లోని గ్రామాలను కూడా సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది. 33 జిల్లాలను 17 జిల్లాలకు కుదించేందుకు కమిటీ వేసి ఆ కమిటీ సూచనల మేరకు మార్పులు చేపట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# మూడుచింతలపల్లి లో మండల సర్వసభ్య సమావేశం

- సమావేశంలో పలు సమస్యలను లేవనెత్తిన సభ్యులు
- మండల అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేశా - ఎంపిపి హారిక మురళీ గౌడ్

✍ జయభేరి, మే 28 :

మూడుచింతలపల్లి మండల అభివృద్ధి కి విశేషంగా కృషి చేశానని, మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎంపిపి హారికమురళీగౌడ్ అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి హారికమురళిగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పలు శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజయ్యారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో ప్రస్తావించారు. లక్ష్మాపూర్ లో రైతులకు పట్టాదార్ పానుపుస్తకాలు రావడం లేదని, దీంతో రైతులు రైతుబంధు, రైతుభరోసా పథకాలకు అర్హులు కావడం లేదని ఎంపిటిసి పారుపల్లి నాగరాజు తహాశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి దృష్టికి తీసుకు రాగ. ఎజెండాలో లేని అంశాలపై తాను సమాదానం చెప్పలేనని తహాశీల్దార్ స్పష్టం చేశారు. గతంలో పలుమార్లు సర్వసభ్య సమావేశాల్లో రైతులకు సంబందించిన అంశాలను మాట్లాడటం జరిగిందని , కాగా కొంత మంది రైతులకు న్యాయం జరిగిందని ఎంపిటిసి నాగరాజు అన్నారు. రైతుల సమస్యలపై సభలో మాట్లాడటం తప్పా అని అయన ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాపై ఎఈ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ఎక్కువ గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ అంతరాయానికి తమ సిబ్బంది కానీ తాము కానీ ఏలాంటి ఎలిసి తీసుకోవడం లేదని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని పిఆర్ ఎఈ శ్రీను తెలిపారు.ఇక మిషన్ భగీరథ పథకం ద్వార మండలంలోని పలు గ్రామాలకు నీరు సరిగా రావడం లేదని కార్యదర్శులు సభ దృష్టికి తెచ్చారు. ఉపాధిహామీ పథకం ద్వార మంజూరైన పనులపై రైతులకు అవగాహన కల్పించాలని కేశవరం ఎంపిటిసి గోనె హనుమంత్ రెడ్డి సభలో అధికారుల దృష్టికి తెచ్చాడు. మూడుచింతలపల్లిలో కల్వర్టులపై భవనాల నిర్మాణం చేపడుతున్నారని ఎంపిటిసి నాగరాజు ఇరిగేషన్ అధికారి ఎఈ స్వప్న దృష్టికి తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వత్సలాదేవి, వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, తహాశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి. కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కవితను తప్పించేందుకు కేసీఆర్ పక్క ప్లాన్



✍ జయభేరి, హైదరాబాద్:

కవితను తప్పించేందుకు కేసీఆర్ ప్లాన్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో కీలక విషయాలు వెల్లడించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బీజేపీ నేత బీఎల్ సంతోష్‌ను అరెస్టు చేసి కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి తప్పించాలనేది కేసీఆర్ ప్లాన్ అని వివరించారు. అయితే ఈ కేసును సిట్ నుంచి బదిలీ చేసి సీబీఐకి అప్పగించాలని కోర్టు చెప్పడంతో కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని రాధాకిషన్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు..

# ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ పోటీకి ఎంట్రీలకు ఆహ్వానం

- ఆర్థిక అక్షరాస్యత మెరుగైన ఆర్థిక శ్రేయస్సు, స్థిరత్వానికి దారితీస్తుంది: డాక్టర్ మణి పవిత్ర
- మన జనాభాలో 77% అక్షరాస్యులు ఉన్నప్పటికీ, 24% కంటే తక్కువ మంది ఆర్థిక అక్షరాస్యులు, డాక్టర్ మణి పవిత్ర

✍ జయభేరి, హైదరాబాద్, మే 28:

ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ కోసం ఎంట్రీలు ఆహ్వానించబడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఫార్చ్యూన్ అకాడమీ, ఆర్థికంగా విజయవంతమైన వ్యక్తుల సైన్యాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు, ఫార్చ్యూన్ అకాడమీ ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తోందని ఫార్చ్యూన్ అకాడమీ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ మణి పవిత్ర మంగళవారం రెడ్ హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. మన జనాభాలో 77% అక్షరాస్యులు ఉన్నప్పటికీ, 24% కంటే తక్కువ మంది ఆర్థిక అక్షరాస్యులు. భారతదేశంలో కేవలం 17% మంది యుక్తవయస్కులు ఆర్థికంగా అక్షరాస్యులు. గ్లోబల్ ఫైనాన్షియల్ లిటరసీ సర్వే ప్రకారం, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత సమగ్రమైన ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రపంచ కొలత, భారతదేశం 24% ఆర్థిక అక్షరాస్యత రేటుతో 144 దేశాలలో 73వ స్థానంలో ఉంది. ఆర్థిక పరిజ్ఞానం, అవగాహన లేకపోవడం వల్ల మెజారిటీ భారతీయులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఆర్థిక అక్షరాస్యత అనేది వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పెట్టుబడి వంటి వివిధ ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకోవడం. సమర్థవంతంగా ఉపయోగించడం, డాక్టర్ మణి పవిత్రను 'మనీ పవిత్ర Money Pavitra' అని పిలుస్తారు. డాక్టర్ మణి పవిత్ర, ఫైనాన్స్ మెంటర్. ఫార్చ్యూన్ అకాడమీ సహ వ్యవస్థాపకురాలు, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్, కోచ్, సామాజిక కార్యకర్త, రచయిత్రి, ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆమె మిలియన్ తల్లుల చొరవను తీసుకొనివచ్చింది. తల్లులను ఆరోగ్యంగా, ఫిట్‌గా, ఆర్థికంగా స్వతంత్రంగా ఉంచడానికి అద్దేశించింది ఆ చొరవ.

డాక్టర్ మణి పవిత్ర మీడియాతో ఇంటరాక్ట్ చేస్తూ, కెరీర్‌లో ఎంత ఉన్నతంగా ఎదిగినా, ఎంత బాగా సంపాదించినా డబ్బును చక్కగా నిర్వహించాలని అన్నారు. బాగా సంపాదించిన చాలా మంది ధనవంతులు, ప్రముఖులు, సెలబ్రిటీలు తమ డబ్బు మొత్తాన్ని పోగొట్టుకున్నారు. కాబట్టి ఆర్థిక అక్షరాస్యత ఈనాటి అవసరం. ధనవంతులు, ప్రముఖుల జీవితాలు తరచుగా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ పెద్ద సెలబ్రిటీలకు కూడా డబ్బు సమస్యలు ఉంటాయి. దీనికి విరుద్ధం కూడా చాలా మంది ప్రజలు ఏమి లేని స్థితి నుండి సుసంపన్నులుగునా ఎదిగిన కథలను ప్రేరేపించడం చూస్తాము. ఇప్పటికీ బడ్జెట్‌తో జీవించే ధనవంతులు, ప్రసిద్ధులు ఉన్నారు. ఇంగ్వర్ కాంప్రాడ్, IKEA వ్యవస్థాపకుడు; ఒక అమెరికన్ వ్యాపారవేత్త, పెట్టుబడిదారుడు, పరోపకారి, వారెన్ బఫెట్, ఇన్ఫోసిస్‌కి చెందిన నారాయణ్ మూర్తి ఇలా ఎంతో మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫార్చ్యూన్ అకాడమీ ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తోంది.




చలనచిత్రం ఇంగ్లీష్ లేదా తెలుగులో ఉండాలి. క్షితిజ సమాంతర లేదా నిలువు ఆకృతిలో ఉండాలి. 2 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో ఉండాలి. అన్ని ఎంట్రీల పై హక్కు ఫార్చ్యూన్ అకాడమీకి చెందుతుంది. సమాజం లో ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కల్పించి ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి తమవంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో ఆలాంటి కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై సమాజానికి, మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ పోటీని నిర్వహిస్తున్నారు. ఈ అంశంపై పోటీ బహుశా మొదటిసారి నిర్వహించబడుతోంది.

షార్ట్ ఫిల్మ్‌లు తప్పనిసరిగా డబ్బు ప్రాముఖ్యత, డబ్బు తో ఏమి కొనగలం. దేనిని కొనలేము, పెట్టుబడి, గుణించడం, పొదుపు సంస్కృతి, మధ్యతరగతి డబ్బు సమస్యలు, డబ్బు, ఎమోషనల్ కనెక్షన్, ర్యాగ్స్ టు రిచ్, పిగ్గీ బ్యాంక్ యొక్క ప్రాముఖ్యతపై మున్నగు




ఏదైనా షాంశాలపై దృష్టి పెట్టాలి. పొదుపు, ప్లాస్టిక్ డబ్బు, డిజిటల్ లావాదేవీలు, ఆదా చేసిన డబ్బు సంపాదించిన డబ్బు, మహిళలు, ఆర్థిక అక్షరాస్యత అవసరం మొదలైనవి. వారు సంపాదించే డబ్బు గురించి ప్రజలకు ఎక్కువ శ్రద్ధ వహించే ఇతర సంబంధిత విషయాలపై షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించాల్సి ఉంటుంది.

జ్యూరీచే నిర్ణయించబడిన మొదటి మూడు అవార్డువిజేత ఎంట్రీలకు ప్రశంసాపత్రం మరియు వరుసగా రూ. 25000/, 15000/ మరియు 10,000/ నగదు బహుమతులు ఇవ్వబడతాయి. ఐదు ఎంట్రీలకు ఒక్కొక్కటి రూ. 1000/కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వబడతాయి.

**ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ పోటీకి న్యాయనిర్ణేత ప్రమాణాలు**

1. **సందేశం యొక్క స్పష్టత:** చలనచిత్రం ఆర్థిక అక్షరాస్యత యొక్క ముఖ్య భావనలను స్పష్టంగా, అర్థమయ్యేలా ఎంత ప్రభావవంతంగా తెలియజేస్తుంది?
2. **సృజనాత్మకత, వాస్తవికత:** ఆర్థిక అక్షరాస్యత అంశాలను ప్రదర్శించడానికి చలనచిత్రం ప్రత్యేకమైన దృక్కోణాలను లేదా సృజనాత్మక విధానాలను అందిస్తుందా?
3. **నిశ్చితార్థం:** కథ చెప్పడం ఎంత ఆకర్షణీయంగా ఉంది? ఫిల్మ్ అంతటా ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంటుందా?
4. **ఔచిత్యం:** ఈ చిత్రం ముఖ్యమైన, లక్ష్య ప్రేక్షకులకు వర్తించే సంబంధిత ఆర్థిక అంశాలను ప్రస్తావిస్తుందా?
5. **ప్రొడక్షన్ క్వాలిటీ:** సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ డిజైన్, ఓవరాల్ టెక్నికల్ ఎగ్జిక్యూషన్ పరంగా షార్ట్ ఫిలిం రూపిందించబడింది?
6. **ఇంపాక్ట్:** సినిమా ప్రేక్షకుడిపై శాశ్వత ముద్ర వేస్తుందా? ఇది చర్యను ప్రేరేపిస్తుందా లేదా ఆర్థిక అక్షరాస్యత గురించి ఆలోచనను రేకెత్తిస్తుంది?
7. **ఖచ్చితత్వం:** చిత్రంలో అందించిన సమాచారం ఎంత ఖచ్చితమైనది మరియు సమాచారంగా ఉంది? ఇది ఆర్థిక విషయాలపై నమ్మకమైన సలహా, మార్గదర్శకత్వాన్ని అందజేస్తుందా?

ఈ ప్రమాణాలు పోటీకి సమర్పించబడిన చలనచిత్రాలు సమాచారంతో కూడుకున్నవి కానీ ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడంలో ఆకర్షణీయంగా మరియు ప్రభావవంతంగా ఉన్నాయని నిర్ధారించడంలో సహాయపడతాయి.

ఈ పోటీ ఎడ్యుటైన్‌మెంట్ (ఎడ్యుకేషన్ ప్లస్ ఎంటర్‌టైన్‌మెంట్) భాగస్వామ్యవిలువైన షార్ట్ ఫిల్మ్‌ల శ్రేణిని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎవరైనా పాల్గొనవచ్చు. ఒకరు ఒకటి కంటే ఎక్కువ ఎంట్రీలను కూడా పంపవచ్చు. ఎలాంటి ఎంట్రీ రుసుము లేదు, ఈ పోటీ యొక్క మా అంతిమ లక్ష్యం ఆర్థిక నిర్వహణ గురించి జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం. డబ్బు సంపాదించడం, పొదుపు చేయడం, నిర్వహించడం, పెట్టుబడి పెట్టడం గురించి అవగాహన కల్పించడం. ప్రజలందరికీ ఆర్థిక అక్షరాస్యత సమాచారం ఆడించడం. ఎంట్రీలను స్వీకరించడానికి చివరి తేదీ జూలై 31, 2024. దయచేసి మీ వీడియోలను fortuneacademyhub@gmail.comకు ఇమెయిల్ చేయండి. మరింత సమాచారం కోసం 9848042020 పై సంప్రదించగలరు. అవార్డు ఫంక్షన్ ఆగస్టు/సెప్టెంబర్ 2024లో జరుగుతుంది.


# నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై దాడులు

✍ జయభేరి, కరీంనగర్, మే 28:

ఎలాంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్, రుద్రంగి మండలం కేంద్రానికి చెందిన బొందు అంజయ్య, గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరుగంటి రాములు నకిలీ ఏజంట్లుగా గుర్తించారు. ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నకిలీ వీసాలు ఇచ్చి మోసానికి పాల్పడుతున్నారని తెలిపారు.ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారికి నకిలీ విసాలు అంటగట్టి అందినకాడికి దోచుకుని మోసానికి పాల్పడే వారు చాలా మంది ఉన్నారని ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 19 మందిని గుర్తించి కేసులు నమోదు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.నకిలీ గల్ఫ్ ఎజెంట్స్ విజిట్ వీసాల పై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి గల్ఫ్ దేశాలకి పంపిస్తారని చెప్పారు. అక్కడికి వెళ్ళిన తరువాత కంపెనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతునాయని తెలిపారు.ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు నమోదు కాగ, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేసే వారి ఏజెన్సీ రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారిపై PD యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళాలనుకునే వారు లైసెన్స్



కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలని కోరారు.నకిలీ ఏజంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకోడానికి పోలీస్ శాఖ వారిని సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు.. విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకొని , పాస్ ఫోర్ట్ తీసుకుని పంపకుండా మోసం చేసిన , నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని కోరారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణ కోసం ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలో పలు లాడ్జిలు, హోటల్స్ పై పోలీసులు దాడులు నిర్వహించారు. లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు పరిశీలించారు.లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని లాడ్జీల నిర్వాహకులను హెచ్చరించారు. ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమచారం ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హోటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. తనిఖీల్లో తంగళ్ళలపల్లి మండల కేంద్రంలో చందా అరుణ, చందా నందిత ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తేలడంతో వారిపై కేసు నమోదు చేసి విటుడు రాహుల్ యాదవ్ అను అరెస్టు చేసినట్లు ఎస్పీ ప్రకటించారు. వ్యభిచారం నిర్వహిస్తే కఠిన కేసులు పెడతామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# బుల్గారీ.. నగలమారి!

సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ప్రియాంక చోప్రా. బాలీవుడ్‌లో స్టార్ హాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తనదైన స్టైల్ డ్రెస్సింగ్‌తో బీటౌన్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా నిలిచే ప్రియాంక.. తాజాగా ఓ ఈవెంట్లో మెరిసి మరోసారి వార్తల్లో నిలిచింది. అత్యంత ఖరీదైన నెక్లెస్ ధరించిన ప్రియాంక ఆ ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. రోమ్‌లో జరిగిన బుల్గారీ 140వ వార్షికోత్సవానికి హాజరైన ముద్దుగుమ్మ బ్రాండ్ క్లాసీ ఆభరణాలను ధరించింది. ఇప్పుడు ఆమె వజ్రాల కంఠాభరణం గురించి చర్చోపచర్చలు సాగుతున్నాయి. మొత్తం 200 క్యారెట్ల వజ్రాలతో తీర్చిదిద్దిన ఈ వజ్రాల నెక్లెస్ ధర దాదాపు రూ. 358 కోట్లని తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. ఆ నెక్లెస్ చేయడానికి దాదాపు 2,800 గంటల సమయం పట్టినట్లు తయారీదారులు చెబుతున్నారు. మొత్తంగా అత్యంత ఖరీదైన వజ్రాల ఆభరణంతో తళుకులీనిన ప్రియాంక సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతున్నది.






# రక్తసిక్తమైన కల్యాణ్‌రామ్ పిడికిలి

నందమూరి కల్యాణ్‌రామ్ 21వ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను ఎన్టీయార్ జయంతి సందర్భంగా మేకర్స్ విడుదల చేశారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బసులు నిర్మాతలు. మంగళవారం విడుదల చేసిన గ్లింప్స్‌లో కల్యాణ్‌రామ్ చేతిని మాత్రమే మేకర్స్ రివీల్ చేశారు. చేతికి రుద్రాక్ష మాల.. చేతినిండా రక్తం.. బిగించి వున్న కల్యాణ్‌రామ్ పిడికిలి.. వీటిని ఈ గ్లింప్స్‌లో చూడొచ్చు. 'ది ఫిస్ట్ ఆఫ్ ఫ్రేమ్' కొటేషన్‌తో విడుదలైన ఈ గ్లింప్స్ ద్వారా కల్యాణ్‌రామ్ కేరక్టర్ ఇందులో ఎంత శక్తిమంతంగా ఉంటుందో దర్శకుడు చెప్పకనే చెప్పాడు. విజయశాంతి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. 'సరిలేరు నీకెవ్వరు' తర్వాత ఆమె చేస్తున్న సినిమా ఇదే. 'కర్తవ్యం' తరహాలో పవర్‌ఫుల్ డైనమిక్ పాత్రలో ఆమె కనిపించనున్నారని మేకర్స్ ప్రకటించారు. సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోకనాథ్, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా. నిర్మాణం: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్.

# మనమే వెడ్డింగ్ సాంగ్ లాంచ్ టైం ఫిక్స్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ Sharwa35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన World Of Manamey వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు Sharwa 36, Sharwa 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. Sharwa 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు డైరెక్షన్‌లో Sharwa 37 చేస్తున్నాడు.



# బచ్చలమల్లి భావోద్వేగ ప్రయాణం

అల్లరి నరేశ్ కామెడీ రోల్స్ ఎక్కువ చేసినా.. తను జనాల మెప్పు పొందింది మాత్రం సీరియస్ పాత్రల్లోనే. ప్రాణం, నేను, గమ్యం, శంభో శివశంభో, నాంది, మహర్షి.. రీసెంట్‌గా వచ్చిన 'నా సామిరంగ'.. ఈ సినిమాలన్నింటిలో ఆయన చేసింది ఎమోషనల్ కేరక్టర్లే. అవే నటుడిగా అల్లరి నరేశ్‌ను ఓ స్థాయిలో నిలబెట్టాయి. ఈ కోవలోనే ఆయన చేస్తున్న సినిమా 'బచ్చల మల్లి'. 1990 కాలంనాటి భావోద్వేగ ప్రయాణంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఉద్వేగవంతమైన పాత్రలో అల్లరినరేశ్ కనిపించనున్నారు. సుబ్బు మంగదేవి దర్శకుడు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మాతలు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మంగళవారం మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మునుపెన్నడూ చూడని మాస్ అవతారంలో, సీరియస్ లుక్‌తో అల్లరి నరేశ్ కనిపించారు. రిక్షామీద కూర్చుని సిగరెట్ తాగుతూ, మ్యాసీ హెయిర్, గడ్డంతో మాస్ ప్రేక్షకులకు మెచ్చేలా అల్లరి నరేశ్ లుక్ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేశ్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, వైవా హర్ష, ప్రవీణ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథనం: విప్పర్తి మధు, కెమెరా: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com